కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 24 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 24 జనవరి 2025



# పాత రికార్డులన్నీ బ్రేక్

**● ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ. రూ.56,300 కోట్ల పెట్టుబడులు ● కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు**

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించను న్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక వివరాలు 2లో



## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

**● చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ**

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా వివరాలు 2లో

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

**●రైతు మహా ధర్నాకు అనుమతి**




## హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

**● ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన ● ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు**



**హైదరాబాద్,23 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ వివరాలు 2లో



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,23 (పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గి చలితీవ్రత నానాటికి పెరుగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు చలికారణంగా గజగజ వణికిపోతున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో దట్టమైన వివరాలు 2లో

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

**త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**



**హైదరాబాద్,23 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్‌ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం.

వివరాలు 2లో



## అర్హులైన వారందరికీ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

**● మరోమారు స్పష్టం చేసిన మంత్రి పొన్నం**

**కరీంనగర్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ పక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.




## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

**● ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ ● స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు ● త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు**

**హైదరాబాద్,23 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నా రు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని వివరాలు 2లో

## కిడ్నీ రాకెట్‌లో 8 మంది దళారులు

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** సరూర్‌నగర్ పరిధిలోని అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఎనిమిది మంది దళారులను పోలీసులు గుర్తించారు. గత ఆరు నెలలుగా అలకనంద ఆస్పత్రిలో ఈ తతంగం నడుస్తున్నట్లు గుర్తించారు. బెంగళూరుకు చెందిన వైద్యుడు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వైద్యుడితోపాటు మరికొంత మంది ప్రమేయం ఉందేమోనన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆస్పత్రి నిర్వాహకుడు సుమంత్‌తోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

## హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

పొగమంచు కమ్మేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా యాదాద్రి, భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని కాల్వపల్లి వాగులో కారు ప్రమాదానికి గురైంది. పొగమంచు రోడ్డును కప్పేయడంతో వాగులోకి కారు దూసుకెళ్లింది. కారులో ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.మేడ్చల్ జిల్లాలోని మేడిపల్లి మండలంలో ఉదయం 9 గంటల వరకు పొగమంచు దగ్గలేదు. వరంగల్ రహదారిపై రోడ్లు పొగమంచుతో వాహనాలు కనిపించక ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వాహనదారులు వాహనాలకు లైట్లు వేసుకుని వేగాన్ని తగ్గించుకుని ప్రయాణం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. రాజేంద్రనగర్ 10.5, ఖమ్మంలో 18, రామగుండంలో 12.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెరిగిన చలి, కాలుష్యం వల్ల చిన్నారులు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల పాలవుతున్నారు.

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

(మొదటి పేజీ తరువాయి)

జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా

**- రేషన్ కార్డులు ఇస్తామంటే అడ్డుకోవడమా**

**- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**యాదగిరిగుట్ట,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒక్క కార్డు కూడా ఇవ్వలేని వారు ఇవ్వాళ ప్రజల పేరుతో మొసలి కన్నీరు కారుస్తు న్నారని, పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు. అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.



## పాత రికార్డులన్నీ బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి అజిత్రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

**● రైతు మహా ధర్నాకు అనుమతి**

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు




అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

## ఏకపక్షంగా కూల్చివేతలు మంచివికావు : దానం నాగేందర్

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్లను కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి స్పందించారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడిన దానం.. పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారని ఫైరయ్యారు. నిజంగా రోడ్లకు ఇబ్బంది ఉన్న చోట్ల కూల్చివేతలు చేపడితే ఎటువంటి నష్టం లేదని అన్నారు. కానీ అధికారులు అడ్డగోలుగా కూల్చివేతలు చేపడుతున్నారన్నారు. ఈ కూల్చివేతల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చిరు వ్యాపారులు పొట్టకూటి కోసం షెడ్లు ఏర్పాటు చేసకుంటే వాటిని కూల్చేయటం దుర్మార్గం అన్నారు. వాటిని కూల్చేస్తే వారికి బతుకుదెరువు ఏంటని ప్రశ్నించారు. రేవంత్ సీఎం అయిన తొలినాళ్లలో ఐటీసీ కోహినూర్ వద్ద కుమారి ఆంటీకి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెప్పారు. సీఎం రేవంత్ జోక్యం చేసుకొని ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినట్లు గుర్తు చేశారు. కుమారి ఆంటీ లాగే ఇతర వ్యాపారుల జోలికి వెళ్లొద్దని దానం కోరారు. ఒకవేళ పాలసీ కింద కూల్చివేతలు చేపడితే.. ముందు పాతబస్తీలో కూల్చివేతలు చేపట్టాలన్నారు. అలా చేస్తే.. తాను కూడా సహకరిస్తానని అన్నారు. కూల్చివేతలు చేపడితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. కూల్చివేతల కారణంగా తమకు నిద్రకూడా పట్టడం లేదని దానం వ్యాఖ్యానించారు.

## కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యపడొద్దని.. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు.. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో.. ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):**వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు..

- అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- 62వ డివిజన్ వార్డ్ సభలో ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్







**హనుమకొండ, జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతుంది. ఈ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ 62 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వార్డ్ సభలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుంది. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి అధికారులు పరిశీలిస్తారు. కొత్తగా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా స్థలం లేని వారిది రెండవ జాబిత తయారు చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనాలో దరఖాస్తు చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపాల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. అర్హులైనందరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ లపై నిర్వహిస్తున్న వార్డ్ సభలను సదివిని యోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, డివిజన్ అద్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, సీనియర్ నాయకులు నాగపురి లలితమ ఏం.వి రాజు, బాబు రావు, ర్లంగు సుదీర్, నాగపురి రామ్ కి గౌడ్, బి. ప్రేమ చందర్, ప్రకాష్ రెడ్డి, లింగా రెడ్డి అధికారులు డి.సి. రవీందర్, తహసిల్దార్ భావుసింగ్ పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి





**బయ్యారం, జనవరి 23(పిసిడబ్ల్యు న్యూస్):** మండలంలో జగ్గుతండ గ్రామ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో గురువారం తెల్లవారు జామున 15 గొర్రెలను కుక్కలు దాడి చేసి చంపినట్లు రైతు నాసర్ల వీరన్న యాదవ్ తెలిపారు.గ్రామంలో మునుపెన్నడూ లేని విధంగా కుక్కలు ఉన్నాయని, వాటి దాటికి ఇంటి ఆవరణలో జీవాలు మృతి చెందాయని తెలిపారు.దీనితో సుమారుగా లక్ష 50 వేల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడ చూసిన కుక్కలకు ఎలర్జీ రావడం తో సంబంధిత పశు వైద్యులు వాటికి టీకాలు ఇవ్వకపోవడంతో పిచ్చి పట్టి మూగజీవాలపై, చిన్నపిల్లలపై, ముసలి ముతక వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయని గ్రామ ప్రజలు ఎన్నో మాటలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లనా సంబంధిత శాఖ అధికారులు నిర్లంక్షంగా వ్యవహరించడం తో కోళ్లు, మేకలు, గొర్లు వాటి దాటికి బలవుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని నియంత్రించి కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి
- వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద రూ. 1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని, మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళు తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మన్, మాజీ కార్పొరేటర్లు పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, నాయకులు పులి రాజు, నలుబోల సతీష్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యకురాలు బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల నాణ్యతపై అవగాహన

- సంచార వాహనం ద్వారా జలాల నాణ్యత,ప్రమాణాలకు మొబైల్ టీం..






**బయ్యారం, జనవరి23(పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం మండలం లోని కొత్తపేట గ్రామంలో భూగర్భ జలాల నాణ్యత పై జిల్లా భూగర్భ జల శాఖ అధికారి వేముల సురేష్ అధ్యక్షతన నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ (NHP)లో భాగంగా షేర్ సేవా సంస్థ అధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి వేముల సురేష్ నీటి నాణ్యత పై వివరించారు.నీటి నాణ్యత ప్రయోగశాల వాహనం రాష్ట్రంలో పిజోమీటర్స్ లేని గ్రామాలను ఎంపిక చేసి అక్కడ నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ పొలాల్లోనే నీటి నమూనాలు సేకరించి అక్కడే పరీక్షలు నిర్వహించారు. ఈ సంచార ప్రయోగశాల వాహనం ద్వారా జిల్లాలో 25-30 నీటి నమూనాలు సేకరించినట్లు వివరించారు. భూగర్భ జలాలలోని లవణాలు, ఫ్లోరైడ్, నైట్రేట్, ఫిహెచ్, సల్ఫేర్ ఎంత మోతాదులో ఉన్నాయి అనే విషయాలని అక్కడికక్కడే సేకరించి వ్యవసాయానికి ఉపయోగకరంగా ఉన్నాయా లేవా అనే విషయాన్నీ అక్కడే రైతులకు వివరించారు. లోపాలు ఉన్న నీటికి సలహాలు అందించారు.అధిక ఎరువుల వాడకం వల్ల నష్టాలు, పంట మార్పిడి లాభాలు,వర్షపు నీటి సంరక్షణ పద్దతులు,ఇంకుడు గుంతల వల్ల లాభాలు, వర్షపు నీటికి ఒడిసి పట్టడం, భూగర్భ జలాల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ జియో ఫిసిస్ట్ శ్రీనివాస్, అసిస్టెంట్ హైడ్రో జియాలజీస్ట్ స్నేహ, పంచాయతీ కార్యదర్శి ఇర్ప రాజేష్ మరియు షేర్ సేవా సంస్థ ప్రతినిధి వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటి ఎసెస్సి, ఇంటర్ ప్రత్యేక అడ్మిషన్లలు కొరకు ఫైనల్ తత్కాల్ షెడ్యూల్ విడుదల...



**కరీంనగర్ టౌన్, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2024-25 సంవత్సరమునకు గాను ఎసెస్సీ , ఇంటర్ ప్రవేశాలకు గాను దరఖాస్తు ఫైనల్ తత్కాల్ షెడ్యూల్ 27 జనవరి 2025 నుండి 29 జనవరి 2025 వరకు విడుదల చేయడం జరిగిందని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి డైరెక్టర్ పి.వి.శ్రీహరి తెలిపారు, https://www.telanganaopenschool.org/ ప్రవేశం కొరకు. ఆన్లైన్ దరఖాస్తు తరువాత తప్పని సరిగా అవసరమైన డాక్యుమెంట్స్ సంబందిత సెంటర్ లో అందజేయాలి. విద్యార్థులు వినియోగించు కోగలరని కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.వి.ఎస్. జనార్ధన్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వర్ రావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు PH.8309212661 ను సంప్రదించగలరన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు దేవి శెట్టి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్..





**కరీంనగర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ సీనియర్ బిజెపి నాయకులు దేవిశెట్టి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులను కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం పరామర్శించారు . కరీంనగర్, గణేష్ నగర్ లోని వారి స్వగృహానికి మంత్రి వెళ్లి ఈనెల 17 న అనారోగ్యం తో మరణించిన నవీన్ కుమార్ తల్లి దేవిశెట్టి రాజమణి (75) కుటుంబ సభ్యులను అయన పరామర్శించారు. రాజమణి మరణానికి తమ తీవ్ర సంతాపాన్ని మంత్రి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను దైర్యంగా ఉండాలని కోరారు. రాజమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. దేవిశెట్టి రాజమౌళి, ఐ ద, పి ఆర్ డిపార్టుమెంటు జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, హన్మాండ్లు, జయంత్ కుమార్, దేవిశెట్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకు తలోగ్గకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- పని దినాలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**గార్ల, జనవరి 23 (పిసిడబ్ల్యు న్యూస్):** అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయాలని సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు.మంగపతిరావు భవనంలో గురువారం జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సత్యవతి మాట్లాడారు. గ్రామ సభలలో తీసుకున్న ప్రతి దరఖాస్తు ను క్షేత్రస్థాయిలో సర్వే చేసి రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న గ్రామపంచాయితీ లలో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బరోసా సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలలో తీసుకున్న ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి రాజకీయ పార్టీలకు తలోగ్గకుండ లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. జాతీయ గ్రామీణా ఉపాధి హామీ పని దినాలతో సంబంధం లేకుండా,రెండు సంవత్సరాలుగా కొన్ని ప్రాంతాలలో పని కల్పించని కార్డు దారుల తో సహ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల సిపిఎం అధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సర్వేలో సుమారుగా 70 శాతం మందికి గ్యాస్ సబ్సిడీ, రైతు రుణాలు మాఫీ కాలేదని తమ దృష్టికి తీసుకు వచ్చారని వెంటనే అ సమస్యలను పరిష్కరించాలని కోరారు.గత ప్రభుత్వం హయంలో పోడు సాగుదారులకు ఇచ్చిన పట్టా లకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వడం లేదని వెంటనే బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు,ఎ.వీరాస్వామి,కార్యకర్తలు యం.అశోక్, ఎస్.నాగరాజు, ఎస్.ఉమావతి, టి.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.




# శాతవాహన యూనివర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సురపల్లి సుజాతకు శాలువాతో సత్కరించి గౌతమ బుద్ధుడు విగ్రహం బహుకరణ...

**కరీంనగర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సురపల్లి సుజాతని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి గౌతమ బుద్ధుడు విగ్రహాన్ని బహుమతి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు జెట్టీపల్లి అనీల్ కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి తడగొండ ప్రవీణ్ కుమార్ మరియు ఎ.అశోక్ మరియు సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 7 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి

**వెల్గటూర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వెల్గటూర్ జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో 7 లక్షల సిసి రోడ్డు పనులను వెల్గటూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గోల్ల తిరుపతి గురువారం ప్రారంభించారు. గొల్ల తిరుపతి ఇంటి నుండి శ్రీరాముల గంగయ్య ఇంటి వరకు అదేవిధంగా డ్యాగ రాజయ్య ఇంటి నుండి సంఘ సత్తయ్యఇంటి వరకు ఎడు లక్షల సీ.సీ రోడ్డు వలన ఈ వాడ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తునూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరం రెడ్డి, శ్రీరాముల గంగయ్య, డి రాజయ్య, శ్రీనివాస్, ఏ.ఈ రాజు పాల్గొన్నారు.



## నగరంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



**కరీంనగర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్ర సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని నేడు కరీంనగర్ లోని సుభాష్ నగర్ లోని నేతాజీ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే , కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి పూలమాలలు వేసి నమస్సుమాంజలి అర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గుండెపోటుతో మరణించిన ఇంజనీర్ చంద్రశేఖర్‌కు నివాళు లర్పించిన ఎమ్మెల్యే కంపల్లి...



**కరీంనగర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ గుండెపోటుతో మరణించగా అపోలో హాస్పిటల్లో వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ మేయర్...





**కరీంనగర్ టౌన్, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ స్ట్రీట్ వెండర్ షెటర్స్ ప్రారంభోత్సవానికి హాజరైన కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్, స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్సిపల్ మేయర్ వై. సునీల్ రావు, కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో హాజరైనారు, గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ వెనుకాలోని హాస్పిటల్ స్ట్రీట్, వద్ద గల స్ట్రీట్ వండర్ షెటర్స్ కు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవం చేసినారు.

## బట్టు మల్లయ్యను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పులేశ్వర్

**వెల్గటూర్, జనవరి 23 (పిసిడబ్ల్యూన్యూస్ ప్రతినిధి):** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బట్టు రామస్వామి తండ్రి బట్టు మల్లయ్య అనారోగ్యంతో శస్త్రచికిత్స జరగ్గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో ఇంటి వద్ద పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్,పడిదం నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం

● ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేసే నాలుగు సంక్షేమ పథకాలపై నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిధిగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా మా ప్రభుత్వం పనిచేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న కూడా పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించడానికి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పని చేస్తున్నారు ఇప్పటికే ఉచిత బస్సు,ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు పేద ప్రజలను ఆదుకోవడమే మా ప్రభుత్వం లక్ష్యం కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు రైతులను రుణ విముక్తి చేయాలనీ దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశాం ఈ ముంజంపల్లి గ్రామంలో 195 మందికి ఒక కోటి ఇరువైఆరు లక్షల ఇరువై ఎనిమిది వేల రూపాయల రుణమాఫీ జరిగింది ఇంకా 21 మందికి బ్యాంకు అమౌంట్ జమ కాలేదు 24 మందికి కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరుగలేదు అవి కూడా తొందర్లోనే పూర్తి చేస్తాం సన్నవడ్లకు 500 బోనస్ అందించాం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం చేస్తూ సభలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్న దొంగలకు బుద్ధి చెప్పాలన్నారు గ్రామ సభల ద్వారా ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జర్నలిస్ట్‌కు చేయూత

● రూ.30,300, నిత్యావసర సరుకులు అందజేత



**పెద్దపల్లి, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ. 30,300, అలాగే నిత్యావసర సరుకులను గురువారం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందజేశారు. చేయూతనందించేందుకు సహృదయంతో ముందుకు వచ్చిన జర్నలిస్ట్ లకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, సభ్యులు నసీర్, జిలకర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ ..

● చామనపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీనివాస్



**కరీంనగర్ రూరల్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి విశేషంగా నిధులు కేటాయించి కృషి చేస్తుందన్నారు. దేశాభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలు లాంటివని పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజాపాలనతో ప్రజలకు చేరువైందన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షుడు కంరెడ్డి రాంరెడ్డి , బ్లాక్ అధ్యక్షుడు సాయిని తిరుపతి , మండల ఉపాధ్యకుడు జెగ్గని కనుకయ్య, మండల కార్యదర్శి సాయిని శ్రీనివాస్ ,గ్రామ అధ్యక్షుడు శంకరయ్య, నాయకులు బుర్ర గంగాయ్య , డీకొండ గంగాయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో పాత్రికేయులకు సహాయం చేయండి...

● ఎమ్మెల్యేలు పెద్దమనుసుతో జర్నలిస్ట్‌లకు ఇందిరమ్మఇండ్లు ఇవ్వాలి

● టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్



**కురవి, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుతం కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తులు చేసుకున్న జర్నలిస్ట్ లందరికీ ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు పెద్దమనుసుతో సహకరించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ములుగు, డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మండలాలు ఉన్నాయని, మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లు తమ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కుంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ.., మండలాల్లో విలేకరులుగా పనిచేస్తున్న జర్నలిస్ట్ లు ఆ మండలంలోని వేరు వేరు గ్రామాలకు చెందినవారై ఉంటారని, ఏ గ్రామంలోనైనా ఒక్కరిద్దరు జర్నలిస్ట్ ల కన్నా ఎక్కువగా ఉండరన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇండ్లలో ఒకటి, రెండుగృహాలను జర్నలిస్ట్ లకు అందజేయడం ప్రజాప్రతినిధులకు, అధికారులకు పెద్ద సమస్య కూడా కాదని సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి స్వంత గ్రామాల్లో జర్నలిస్ట్ లు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి ఖచ్చితంగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఎమ్మెల్యే లను, అధికారులను కోరారు. మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, సమాచాం ప్రసారశాఖల మంత్రి కూడా అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ అంశాన్ని పరిశీలించి సాను కూలంగా నిర్ణయం తీసుకోవాలని, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లకు, జిల్లా కలెక్టర్ కు జర్నలిస్ట్‌ల న్యాయమైన డిమాండ్ నెరవేర్చే విధంగా సూచన చేయాలని సిహెచ్ శ్రీనివాస్ అభ్యర్థించారు.

## దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ప్రతి భారతీయుని గుండెల్లో విప్లవాన్ని నింపిన అగ్నికణం నేతాజీ సుభాష్ చంద్రబోస్...

● బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు





**కరీంనగర్ టౌన్, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ప్రతి భారతీయుని గుండెల్లో విప్లవాన్ని నింపిన అగ్నికణం, "ఆజాద్ హిందూ ఫౌజ్"ను స్థాపించి బ్రిటిష్ గుండెల్లో తూటాగా మారిన వీరాకిషోరం "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా కరీంనగర్ సుభాష్ నగర్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీంనగర్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ నయీం. బి మధు. ఎండి ఇమ్రాన్. షేక్ నబి. ఇస్మాయిల్. నాహిద్ తఖ్వీర్. భాస్కర్ తదితరులున్నారు.

## పథకంలో పేరు లేనివారు నిరాశ నిస్పృహాలకు లోను కావద్దు

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**చిట్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం గోపాలపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ మరియు వార్డు సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.అనంతరం ఆయా గ్రామ మరియు వార్డు సభలల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో సొంత స్థలం ఉన్న వారికి ఇస్తున్నట్లు తెలిపారు. తరువాతి దశలో భూమి లేని వారికి ఇస్తామని తెలిపారు.



# రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్: విజయ్ కుమార్ నారమళ్ల గురుదక్షిణ అధ్యక్షులు...

**కరీంనగర్ టౌన్, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విజయ్ కుమార్ నారమళ్ల గురుదక్షిణ అధ్యక్షులు మాట్లాడుతూ.. మనం ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. గణతంత్రం అంటే మన దేశాన్ని మనమే పరిపాలించుకోవడం. మరి పరిపాలించుకోవాలి అంటే మనకు ఒక రాజ్యాంగం ఉండాలి. మరి ఆ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితోద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చిన్న వయసు నుండి ఆయన ఎదుర్కొన్న అవమానాలు ఏంటి? దేశ తలరాతతో సమానమైన రాజ్యాంగాన్ని రాసే స్థాయికి ఆయన ఎలా చేరుకున్నారు? ముట్టుకోవడానికి కూడా వీలు లేదన్న వ్యక్తి... దేవుడిలా కొలిచే స్థాయికి ఎలా ఎదిగారు? ఇలా ఎంతో స్ఫూర్తిని కలిగించే అంబేద్కర్ గారి గురించి తెలుసుకుందాం. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ (Ramji Maloji Sakpal) మరియు భీమాబాయ్ (Bhimabai) అనే దంపతులకు మధ్య ప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారి గా పరిగణించేవారు. 14 మంది సంతానంలో ఈయన చివరివాడు. ఈయన పూర్తి పేరు భీంరావ్ రాంజీ అంబేద్కర్ (Bhimrao Ramji Ambedkar). ఈయన తండ్రి బ్రిటిష్ ఆర్మీలో సుభేదార్ గా పని చేసేవారు.దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు.చివరికి స్కూల్ లో కూడా మిగిలిన పిల్లలు అందరూ లోపల కూర్చుంటే అంబేద్కర్ మాత్రం తరగతి గది బయట తలుపు దగ్గర కూర్చునేవారు. చివరికి దాహం వేస్తే కుండలోని మంచి నీళ్లుకూడా తాగడానికి అనుమతి ఉండేది కాదు. ఆ విధంగా ప్రతి చోట కులం పేరుతో ఆయన వివక్షతకు గురయ్యేవారు. అయితే చదువులో మాత్రం అంబేద్కర్ ముందు ఉండేవారు. దాంతో కృష్ణాజీ అంబేద్కర్ అనే ఒక ఉపాధ్యాయుడికి మాత్రం అంబేద్కర్ అంటే అభిమానం ఉండేది. అప్పటివరకు అంబేద్కర్ గారి ఇంటిపేరు అంబవాడేకర్. కానీ ఆ ఉపాధ్యాయుడు ఆ పిల్లవాడి మీద ఉన్న అభిమానంతో అంబవాడేకర్ అనే పేరును తీసేసి తన పేరైన అంబేద్కర్ గా మార్చారు. అప్పటి నుండి ఈయన పేరు బి.ఆర్.అంబేద్కర్ గా మారింది. అయితే పై చదువులకు వెళ్ళడానికి ముందే అంబేద్కర్ కి 15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు, 9 ఏళ్ల వయసు ఉన్న రమాబాయి అనే అమ్మాయితో పెళ్లి చేసేశారు. అప్పటికే బరోడా మహారాజ్ సాయాజీ రావు గైక్వాడ్ పేద విద్యార్థులకి ఆర్థికంగా సహాయం అందిస్తున్నారు అని తెలుసుకున్నారు. అలా బరోడా సంస్థానం నుండి వచ్చే నెలకి 25 రూపాయల స్కాలర్షిప్ తో 1912 నాటికి బొంబాయి యూనివర్సిటీ నుండి Economics and political science డిగ్రీ పట్టా పొందారు.BA , MA , MSc, DSC, Phd, LLD, dlit, Barister, ఇలా ఎన్నో డిగ్రీలను ఆయన సాధించారు. ఒక వ్యక్తి ఒక జీవిత కాలం లో ఇన్ని డిగ్రీలను పొందడం అంటే మాటలు కాదు. 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ బ్రిటిష్ పాలనలో తయారైన 1935 భారత ప్రభుత్వ చట్టమే అమల్లో ఉండేది. అయితే మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలి అని మన దేశ మేధావులు అంతా కలిసి రాజ్యాంగ రచనకు పూనుకున్నారు. రాజ్యాంగ రచన కోసము రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు, ఈ కమిటీకి నేతృత్వం వహించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఇందులో ఉన్న సభ్యులు ఒకరు ఒకరు బయటికి వెళ్లిపోవడంతో అంబేద్కర్ పైనే రాజ్యాంగ రచన భారమంతా పడింది. ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రచించారు అంబేద్కర్ భారత రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయము పట్టింది. భారత రాజ్యాంగంలో



అత్యంత ముఖ్యమైన ఆర్టికలు 32 ఇది రాజ్యాంగానికి ఆత్మ హృదయం వంటిది.అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేశారు. వ్యవస్థలో అసమానతలను, వివక్షను అంతం చేసేందుకు కృషి చేశారు. ఎనిమిది గంటల పనిగంటలు మొదలుకొని, ప్రసూతి సెలవుల వరకు కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ఫలితాలను నేడు మనం పొందుతున్నాం. అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉండాలన్నదే అంబేద్కర్ సిద్ధాంతం. “రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగాలంటే, సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా ఉండాలి. సామాజిక ప్రజాస్వామ్యం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించే జీవన విధానం” అని అంబేద్కర్ చెప్పారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు స్థాపనలో అంబేద్కర్ ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతాలు కీలక పాత్ర పోషించాయని ఆర్థిక నిపుణులు చెబుతారు. నేటికీ ఆయన తన రచనల ద్వారా ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నారు. ఈయన జీవితం చివరి సమయంలో 1956 లో నాగపూర్ లో 5 లక్షల మంది తో కలిసి బౌద్ధ మతం స్వీకరించారు. ఆ తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయేవేమో. అందుకే ఈయన చేసిన సేవలకు గాను 1990లో భారత ప్రభుత్వం భారత దేశపు అత్యున్నత పురస్కారం అయిన భారతరత్న అవార్డు తో సత్కరించింది. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మరొక్కసారి అమరించుకుందమని అన్నారు.

# పరపతితోనే సహకార సంఘాల మనుగడ...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..**



**శంకరపట్నం, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పరపతి పెంచుకున్నప్పుడు మనుగడ సాధిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రైతు సేవా కేంద్రం, వాణిజ్య భవన సముదాయాలకు గురావారం ఆయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతు సేవలో తరించాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందని, పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు.ఆ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, డైరెక్టర్లు అంతం రవీందర్ రెడ్డి,తుమ్మల శ్రీరాంరెడ్డి, పద్మ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా సుఖ్యకి మాతృవియోగం

**● భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం గోవిందరావుపేట మండల గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా సుఖ్యా గారి తల్లి గారు అయిన భూక్యా జెమ్ని గత కొద్దిరోజుల క్రితం నుండి అనారోగ్యంతో సతమతమవుతూ నేడు మరణించగా వారి బౌతికి దేహానికి గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు సూరపనేని సాయిబాబు బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి గ్రామ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి కొంపెల్లి శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు

# కురవి మండలాల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ



**మహబూబాబాద్, జనవరి 23(పిసీడబ్ల్యూ న్యూస్):** గురువారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని డోర్నకల్, కురవి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. డోర్నకల్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేశారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పిల్లలకు అందిస్తున్న విద్య బోధనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు బోధించాలని సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయనీ ,ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, నూతన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టడీ రూములు ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, సూచించారు. పాఠశాలలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం డోర్నకల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బలపాల పి.హెచ్. సి లను కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లు తదితరులు ఉన్నారు.

# నెరవేరిన కాసారం ప్రజల చిరకాల స్వప్నం

**● రూ. 2 కోట్ల 50 లక్షలతో కాసారం - గర్షకుర్తి గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి**



**గంగాధర, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం కాసారం వద్ద బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులుగంగాధర మండలం కాసారం గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది.కాసారం నుండి గర్శకుర్తి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులు మంజూరి చేయించారు.అధికారులను, కాంట్రాక్టర్ ను సమన్వయం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన కాసారం రోడ్డును పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. ఏ నాయకుడు కూడా రోడ్డు నిర్మాణం పై దృష్టి పెట్టలేదు.చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.గురువారం గంగాధర మండలం కాసారం వద్ద నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం విలేకరులతో మాట్లాడారు.చొప్పదండి నియోజకవర్గం లోని పల్లెల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాసారం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాసారం గర్షకుర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడమని తెలిపారు.ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఆరోజు ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నిలుపుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్ల రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు హొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన నాగిరెడ్డి పూర్ సర్పంచ్



**గంగాధర, జనవరి 23(పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అయినటువంటి పంజాల లక్ష్మి గారి కుమారుడు పంజాల ఆంజనేయులు మన గ్రామానికి చెందిన ఎవరు చనిపోయిన కూడా వారికి తనవంతు సహాయంగా 50kgల బియ్యాన్ని ఇవ్వడం మన అందరికి తెలిసిన విషయమే, ఐతే ఈ రోజున” పర్లపెల్లి రవి.చనిపోయిన సందర్భంలో వారి కుటుంబానికి 50kgలా బియ్యంన్ని ఇవ్వడం జరిగింది.

# 25న సిపిఐ శతాబ్ది ఉత్సవ సభకు చలో మానుకోట

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి**



**కురవి, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రమజీవుల పార్టీగా ఎన్నో సమరశీల ఉద్యమాలు కొనసాగించిన వందేళ్ల సిపిఐ శతాబ్ది ఉత్సవ సభ కు మానుకోటకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి మండల శివారు సిపిఐ కాలనీలో సిపిఐ శతాబ్ది ఉత్సవ సభ కరపత్రాలను ఆవిష్కరించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పోరాటంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పోరాటం నిర్వహించి, పార్టీలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై గళ మెత్తుతూ అణగారిన వర్గాలకు అనేక హక్కులు సాధించి, రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న వందేళ్ల సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, మానుకోట తొలి శాసన సభ్యులు తీగల సత్యనారాయణ రావు విగ్రహావిష్కరణకు మహబూబాబాద్ డోర్నకల్ శాసనసభ్యులు, ఎంపి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ ఏకూనమనేని హాజరవుతున్నందున ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య,కన్నే వెంకన్న, మల్లమ్మ నాగమణి వెంకటమ్మ వెంకన్న సరస్వతి విజయ తదితరులు పాల్గొన్నారు.


# బ్రిడ్జి జేపీసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం బ్రిడ్జి జేపీసీ పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురంశెట్టి బాలయ్య, మాజీ సర్పంచ్ గువ్వ వీరయ్య, సిపిఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి,వరాల సతీష్, గువ్వ పరశు రాములు, సుద్దాల రాయమల్లు, మామిడిపల్లి లక్ష్మణ్, నందికొండ సురేందర్ రెడ్డి, రేపాక బాబు, మధు , అంజయ్య పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**జగిత్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని స్థానిక టౌన్ హాల్ లో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రేకుర్తి



కంటి ఆసుపత్రి వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 120 మంది హాజరు కాగా డాక్టర్ పరీక్షించి 75 మంది ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి 40 మందిని రేకుర్తి హాస్పిటల్ కు తరలించారన్నారు. 35 మందిని రెండవ విడతగా పంపించడం జరుగుతుందని అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు.

# ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

● సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగమే ● మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం ● ఎటువంటి ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం లేదు

● పోలీసుల వేధింపులు సరైంది కాదు

● ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు దోమల మేరీ






**ఖమ్మం, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చెయ్యొద్దని, సమాజంలో అందరితోపాటు మేము కూడా ఒక భాగమేనని, ట్రాన్స్ జెండర్స్ అయినంత మాత్రాన చులకనగా, అవమానకరంగా బాధించడం సరైనది కాదని, కొందరు పోలీసు అధికారులు తమను నేరస్తులుగా ముద్ర వేసి ప్రతి అంశానికి వేధించడం మానుకోవాలని ఖమ్మం జిల్లా ట్రాన్స్ జెండర్స్ జిల్లా అధ్యక్షురాలు దోమల మేరి ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దోమల మేరీ మాట్లాడుతూ.. మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులమే తప్ప దొంగతనాలకు , ఇతర ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదని, ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులుగా ఉన్నామని ప్రతి అంశానికి మమ్మల్ని బాధ్యుల్ని చేయటం మంచిది కాదని అన్నారు. ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం . ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడాలని విలేకరుల సమావేశంలో వేడుకున్నారు. ఎక్కడ ఏదైనా సంఘటన జరిగిన దానికి హిజ్రాలను బాధ్యులుగా చూస్తున్నారని, వాయిస్ తేడాగా ఉందని భావించి దానికి ట్రాన్స్ జెండర్స్ పై నేరాన్ని మోపడం ఎంతవరకు సమంజసమని, నేరస్తులను గుర్తించే బాధ్యత పోలీసు యంత్రాంగం పై ఉందని, అనేక కేసులలో మేమే నేరస్తులను గుర్తించి పోలీసులకు అప్పగించిన సంఘటనలు అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. ఫంక్షన్లో ఉండగా ఓ పోలీస్ అధికారి తన పట్ల ఆ మర్యాదగా ప్రవర్తించారని, ఫంక్షన్ జరుగుతుండగా అందరి సమక్షంలో ఓ పోలీస్ అధికారి ప్రవర్తించిన తీరు సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మేము కూడా ఒక భాగమేనని మమ్మల్ని గుర్తించి గౌరవించాలని ప్రాధేయపడ్డారు. ఈ విలేకర్ల సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ , ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి , రూప , నాగమణి తదితరులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**చిట్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం తిర్మలపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరాటి భద్రయ్య , నీరటి నారాయణ గార్ల తల్లి నిరటి రాధమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మీరు అధైర్య పడకండి మీ కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ గార్లు వారి వెంట పిట్ట సురేష్ చేరాల సదానందం నాయకులు నల్ల నవీన్ కుస ప్రశాంత్ రెడ్డి మూసాపురి రవీందర్ ఉప్పుల కిరణ్ రాయిని శ్రీకాంత్ గుండ సురేష్ కోడెల నరేష్ రాజు పాల్గొన్నారు

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి మడి వరకు సాగునీరు అందిస్తాం

● చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ ప్రకటనలు చేశారు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**గంగాధర, జనవరి 23(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం, ముంపు బాధితులను ఆదుకుంటాం. 98% గ్రామ సభలు సజావుగా సాగుతున్నాయి.గ్రామసభలపై అబద్ధపు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ బేవర్స్ బ్యాచ్ చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా పనిచేస్తాను.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగంగాధర మండలం మధురనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంగంగాధర మండలంలోని నారాయణపూర్ ప్రాజెక్టు దశాబ్దాల సమస్య. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారిన ప్రాజెక్టు అభివృద్ధిపై ఎవరు దృష్టి సారించలేదు.చాలామంది ఎమ్మెల్యేలుగా, స్వయంగా నారాయణపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఉన్నారు. అయినా నారాయణపూర్ ముంపు సమస్య పరిష్కారం కాలేదు.చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టులను అన్నిటినీ పూర్తి చేసి, చివరి మడి వరకు సాగునీరుఅందజేస్తాం.నారాయణపూర్ గ్రామ ముంపు సమస్యలను పరిష్కరించి ఆదుకుంటాము.గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తోంది.గత పదేండ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదు, ప్రజలకు కనీసం ఒక రేషన్ కార్డు అందించలేదు.గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు విశేష స్పందన లభిస్తోంది.గ్రామ సభలకు వస్తున్న స్పందనను చూసి ఓర్చుకోలేక కొందరు బేవార్స్ బిఆర్ఎస్ బ్యాచ్ అసత్యపు ప్రచారం చేస్తూ రాక్షసానందం పొందుతోంది.ప్రజలు ఎవ్వరూ అసత్యపు ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురికావద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తీరుతాం. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ప్రకటనను చేశారు మంత్రి ఉత్తంకుమార్.నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా తీసుకుంటామని ప్రకటించి ఇక్కడి ప్రజలకు భరోసా కల్పించారు.చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించిన మంత్రులు మొత్తం కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఎస్సై తాండ్ర నరేశ్




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి23(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై తాండ్ర నరేశ్ విద్యార్థులకు సూచించారు. పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం గన్నేరువరం మండలకేంద్రం లోని జడ్పీఎచ్ఎస్ పాఠశాల లో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్య సమస్యలు,అనార్థల గురించి వివరించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు కె. రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో బాగంగా గుంతలు పడ్డ రోడ్డును మర్మతులు చేసిన జగిత్యాల జిల్లా పోలీసులు



**జగిత్యాల, 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు లు కృషి చేస్తునారు. ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణం లోని RTC బస్ డిపో సర్కిల్ దగ్గర గుంతలు ఏర్పడ గా వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల సౌకర్యం , వారి భద్రత దృష్ట్యా మెట్ పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ గారు మానవత ద్రూక్పధంతో స్థానికుల సహాయంతో కంకర తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న ఎస్.ఐ ని పట్టణ ప్రజలు, వాహనదారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## రాజారాంపల్లి గ్రామ ప్రజా పాలన సభ పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ సభలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల యొక్క ఫలాలను అర్హులైన పేదవారికి దక్కే విధంగా చూస్తాము అని ఆయన అన్నారు. ఆర్థికంగా డబ్బులు ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో వర్తింపజేయమని ఆయన తెలియజేశారు. అర్హత ఉండి లిస్టులో పేర్లు రాకపోతే మాకు ఇల్లు రావు,రేషన్ కార్డులు రావు అని భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మంత్రి పొన్నం ప్రభాకర్ నిన్నటి రోజున జైన గ్రామానికి వచ్చినప్పుడు ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన లబ్ధదారులకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించడం జరిగిందని ఉన్నారు. అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా స్వయంగా నేనే బాధ్యత తీసుకుంటామని, పశిగామ వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స నిమిత్తం ఒక అత్యాధునిక సదుపాయాలతో వైద్య సిబ్బందితో ఒక ట్రామా సెంటర్ ను కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందనీ, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ,అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి

**కాప్రా, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర పోరాట యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా సంస్మరణ సభ 23 1 2025 ఉదయం 11 గంటలకు కమలానగర్ ఆఫీసులో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జరిగింది. సంస్మరణ సభకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. భారతదేశ దాస్య సుంకణాలను తెంచడం కొరకు విప్లవ సైన్యం నిర్మించి ఆజాద్ హింద్ పౌజ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు అన్నారు. ప్రారంభ సూచికగా విద్యార్థి నాయకులు సంతోష్ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటానికి అనేక మంది విప్లవకారులు కృషి చేశారని, అందులో అగ్రభాగాన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు పోరాడారని చెప్పారు. అనేకమంది పోరాట ఫలితంగా ఏర్పడిన భారత స్వాతంత్రం నేడు పాలకులు మనువాదాన్ని ముందుకు తీసుకొచ్చి ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా మతోన్మాద శక్తులను ఎండగట్టాలని చెప్పారు. ట్రేడ్ యూనియన్ నాయకులు జె చంద్రశేఖర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ సైన్య నిర్మాణం భారత స్వాతంత్ర పోరాటాన్ని ఒక మలుపు తిప్పిందని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ తో కలిసి కెప్టెన్ లక్ష్మీ సెహగల్ యుద్ధభూమిలో నిలిచారని చెప్పారు. స్వాతంత్రానంతరం కెప్టెన్ సెహగల్ తో పాటు అనేకమంది భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టులో పనిచేశారని, వారి కుమార్తె సుభాషిని అలీ సిపిఎం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులుగా ఉన్నారని అన్నారు. సుభాష్ చంద్రబోస్ గారి ఆశయాల సాధన కొరకు కృషి చేయాలని చెప్పారు. అనంతరం హాజరైన సభ్యులందరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, ఉన్ని కృష్ణ, ఎన్ శ్రీనివాస్, శ్రీనివాసరావు, గణేష్, సంతోష్, శోభ, గౌసియా, కృష్ణమ్మ, మంగమ్మ, సుమిత్ర, రవి, యాదగిరి, గోపి, నర్సింగరావు మరియు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి

**జగిత్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహిసీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి టి, స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు, మ్యాన మహేష్, పుప్పాల సత్యనారాయన, పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో ఎస్సీ బస్తీలలో సమావేశం నిర్వహించారు. గన్నేరువరం మండల జంగపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ గొప్పతనాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అనగారిన వర్గాల ఆశదీపం, దళితోద్ధారకుడు, బహు ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2017 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పార్లమెంట్లో మాట్లాడుతూ రాజ్యాంగం వర్తమానం మరియు భవిష్యత్తుకు మార్గదర్శి అని ప్రతి పౌరుడు ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశము నిర్మించడమే అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందేకాంగ్రెస్ పార్టీ, అనేక మార్లు రాజ్యాంగ సవరణ చేసింది కాంగ్రెస్ పార్టీ, అంబేద్కర్ ని ఓడించిన ఘనతకూడా కాంగ్రెస్ పార్టీదే.. అలాంటి కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గురించి మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థాలను అభివృద్ధి చేసింది. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా అన్నగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా చారిత్రాత్మక కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతుందని అందులో భాగంగా మహిళలకు రాజకీయంగా ఎదగాలని 33 శాతం రిజర్వేషన్ కేటాయించిందని తెలియజేసారు. భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలతో మమేకమై రాజ్యాంగం మరియు డాక్టర్ బాబాఅంబేద్కర్ గురించి తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఖాసీంపేట ఎంపీటీసీ ఏలేటి చంద్రారెడ్డి, విలాసాగరం రామచంద్రం, అరికాంతపు అనిల్ రెడ్డి,అట్టికం రామచంద్రం, పంబాల రాజశేఖర్,సురేందర్,నరేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, పుల్లెల రాము,బండి తిరుపతి, కూన మహేష్, మచ్చ బాలరాజు, వేణు, కూర హరీష్, గట్టు కిషన్, వినయ్, బుర్ర చంద్రశేఖర్, శ్రీను, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అనాధ వృద్ధాశ్రమంలో సరకులు, పండ్లు పంపిణీ



**జగిత్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించుకున్నారు ,ఈ సందర్భంగా జిల్లాకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త పల్లెర్ల సురేందర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శివ గాయత్రి అనాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఒక నెలవారీ సరకులు, పండ్లు అందజేసి అనంతరం కేకు కట్ చేసి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి పనులు చేశారు, అదే బాటలో నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలోపేతం చేయాలని కోరారు నారా లోకేష్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తీరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ ఎన్నో అభివృద్ధి పనులు చేసుకుంటూ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య , కాలగిరి బాపురెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఎలిమిల్ల సత్తయ్య, తుమ్మనపెల్లి పురుషోత్తం, భానుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కూలీలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పండగలా మారింది



**హనుమకొండ, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆప్యాయంగా పలుకరించారు. కూలీలు వేరుశెనగ చేనులో పనులు నిర్వహిస్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. కూలీలతో మమేకమై ముచ్చటించారు. పొలం పనులు ఏ విధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం రైతులకు పండగలా మారిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. అంతేగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేసారని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా తమ వద్దకు వచ్చి కూలీల కష్టాలు తెలుసుకున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.



# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి: పరకాల సిఐ క్రాంతి కుమార్





**పరకాల, జనవరి 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు పాటుపడాలని పరకాల సిఐ క్రాంతి కుమార్ అన్నారు. గురువారం రోడ్డు సేఫ్టీ మంత్ లో కార్యక్రమంలో భాగంగా నడికుడ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పరకాల సిఐ క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. అందరూ తూచా తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తలకు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు తప్పకుండా సీట్ బెల్ట్ వేసుకోవాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని,రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురికావద్దని, ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల చాలా ప్రాణ నష్టం, ఆస్తి నష్టాలు జరుగుతున్నాయని. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలను నడపరాదని, అతివేగంగా,అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని దానివల్ల మీకు ఎదుటి ఎదుటి వాహనదారునికి ప్రాణ నష్టం, వాహనాల డామేజ్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున అందరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సుఖమంతమైన ప్రయాణం చేయాలన్నారు.

# స్వాతంత్ర్యం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు.. పోరాడి సాధించుకోనే హక్కు



**జగిత్యాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత యువతకు ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వేచ్ఛనిస్తాను. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మంత్రంలా వినిపించిన సమర నినాదం ఇది. ఛలో ఢిల్లీ 'జైహింద్ ' అంటూ ఆ మహా నాయకుడు ఇచ్చిన నినాదాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయి. భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన. జననమే తప్ప మరణం లేని మహా నేత.. భారత దేశ ప్రజల హృదయాల్లో 'నేతాజీ'గా చిరస్థాయిగా నిలచిన అమరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, కమలాకర్ రావు,తోట మహేష్ ,లింగన్న, శ్రీను,దేవి రాజలింగం,ప్రమోద్,తోట జగన్,శ్రీనివాస్ తిరుపతి నరేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు జుంబర్తి శాంత యూత్ నాయకులు బలు,రాము,జలంధర్,అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది:వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం పర్వతగిరి మండలం మూడెత్తుల తండా లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను, తరగతి గదిని పరిశీలించి పాఠశాలకు కావాల్సిన వసతులను కల్పిస్తానని తెలియజేస్తు అంగన్వాడి కేంద్రం పిల్లలతో సరదాగా మాట్లాడి వారిని ఆనందింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మూడెత్తుల తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం సైదులుని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజ్



**హనుమకొండ, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పర్వతగిరి మండల పరిధిలోని దౌలతనగర్ గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ భాష సాంస్కృతిక శాఖ దేవాదాయ శాఖ, చలనచిత్ర ప్రముఖ రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రభుత్వ ఆమోదిత కళాకారుడు గడ్డం సైదులుకి పక్షవాతంతో బాధపడుతుండగా.., ఈ విషయం తెలుసుకొని, గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, బందెల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొనికి కొమురయ్య,వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ కత్తుల శ్రీశైలం, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# నేడు చల్వాయిలో గ్రామసభ

- మండల ప్రధాన కార్యదర్శి తేల్ల హరిప్రసాద్



**ములుగు జిల్లా, జనవరి 23 (పిసీడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేటలోని చల్వాయి గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 24 జనవరి శుక్రవరం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ గ్రామసభలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక చేయుటకు గ్రామ సభ కలదు కావున గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా అందరూ హాజరు కాగలరని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు జరిగింది

# నూతన ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు


- జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి



**టేకుమట్ల, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎసై గా బాధ్యతలు చేపట్టిన ఎసై దాసరి సుధాకర్‌ను కలసి పుష్పగుచం అందజేసి శాలువాతో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ,యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ , ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ,టేకుమట్ల మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్, టేకుమట్ల మండల గౌరవధ్యక్షులు మచ్చ సారయ్య, టేకుమట్ల మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య, టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు బోయిని క్రిష్టయ్య , సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, నాయకులు ఇల్లందుల మూగయ్య , దసరాపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు

**టేకుమట్ల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోనిరామకృష్ణాపూర్ గ్రామానికి సంబంధించిన చెక్క కుమార్ మరియు పిట్టల రాజేష్ అనువారు చలివాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేసి తరలించుటకు ప్రయత్నం చేస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు టేకుమట్ల ఎస్ఐ సిబ్బంది వారిని పట్టుకుని వారి అదుపులో కి తీసుకొని నుండి రెండు ట్రాక్టర్ ట్రాలీలు ఒక ట్రాక్టర్ ఇంజన్ అలాగే ఇసుకను లోడ్ చేయుటకు వాడు బకెట్ వంటి పరికరాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినారు ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని టేకుమట్ల ఎస్ఐ సుధాకర్ తెలిపినాడు





## అర్హులకే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**టేకుమట్ల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్ గ్యారంటీ పథకాలు ఇప్పటికే అమలు చేశామని ఈరోజు జరిగే సభ ముఖ్య ఉద్దేశం రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు నిరుపేదలకు పారదర్శకంగా ప్రజలకు అందించి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సభలు ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దాసారపు సదానందం గ్రామానికి సంబంధించిన వివిధ సమస్యలను పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా పొలాలకు వెళ్లి రహదారికి పది లక్షల రూపాయలు గ్రామ పంచాయితీ భవనానికి 25 లక్షల రూపాయలు కలుకోట ఎస్సీ కాలనీ కొత్తపల్లి వాడలకు అదనపు విద్యుత్తు లైన్లో కోసం ఐదు లక్షల తొమ్మిది వేల రూపాయలు తక్షణ సహాయంగా సభాముఖంగా ప్రకటించారు అలాగే ప్రభుత్వ సీలింగ్ భూముల్లో సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తానని సభాముఖంగా ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కటంకూరి రాం నరసింహారెడ్డి మండలాధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి తిరుమల లచ్చిరెడ్డి మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం వివో సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్ గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్ బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్ మాజీ ఉపసర్పంచ్ పుప్పాల రాజు మద్దెల కుమార్ పచ్చిక దిలీప్ రెడ్డి నల్లబెల్లి మొండయ్య దాసరపు మల్లేష్ నాగుల నరేందర్ గోపగాని సదయ్య జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్ దొంతుల శ్రీనివాస్ మండల నాయకులు చింతలపల్లి స్వామి రావు కూర వెంకట్రాజిరెడ్డి కోయడ చిరంజీవి సొ రుపాక సదానందం యూత్ అధ్యక్షులు యాళ్ల నరేష్ కాని గంటి మహేందర్ యాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

### అఖిల భారత వాల్మీకి మహా పంచాయితీ తెలంగాణ అధ్యక్షుడిగా చవరియా కరణ్ సింగ్‌ను నియమించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్ టౌన్, జనవరి 23(పిసిడబ్ల్యూ న్యూస్):** అఖిల భారత వాల్మీకి మహా పంచాయతీ జాతీయ అధ్యక్షుడు చౌదరి సురేందర్ కుమార్ సలహా మేరకు.నగరంలోని వాల్మీకినగర్ ప్రాంతానికి చెందిన చవరియా కరణ్ సింగ్, అఖిల భారత వాల్మీకి మహా పంచాయితీ తెలంగాణ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికయ్యారు, చవరియా కరణ్ సింగ్ ఈరోజు స్మార్ట్ సిటీ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గంగుల కమలాకర్ తన నివాసంలో చవరియా కరణ్ సింగ్‌ను ఆశీర్వదించి.అఖిల భారత వాల్మీకి మహా పంచాయితీ తెలంగాణ అధ్యక్షుడిగా చవరియా కరణ్ సింగ్‌ను నియమించారు.

## రసాభాసగా రేగులపల్లి గ్రామసభ

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి23(పీసీడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా: బెజ్జంకి మండలం లోని రేగులపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో అర్హులైన వారిని గుర్తించలేదని గ్రామస్తులు మరియు టిఆర్ఎస్,సిపిఎం బిజెపి నాయకులు మండిపడ్డారు, రేగులపల్లి గ్రామంలో ఇల్లు లేని వారు 535 మంది అప్లికేషన్ పెట్టుకుంటే 367 మందిని ఎంపిక చేశామని అధికారులు గ్రామసభలో చదివారు, కానీ అర్హులైన వారు పదుల సంఖ్యలో ఉన్నప్పటికీ వారి పేరు జాబితాలో లేకపోవడం తో ఆ నిరుపేదలు తీవ్ర నిరాశకు గురయ్యారు, అధికారులను ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యం వహించారు. వారిని అనర్హులుగా ప్రకటించి నిజమైన భూమిలేని గుర్తించాలని కోరుతున్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించాలని కోరుతూ ఇందులో లేని వారు చాలామంది అర్హులకు మొండి చేయి చూపారు, నూతన రేషన్ కార్డులో కేవలం 46 మాత్రమే పేర్లు చదివారు కానీ రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్న వారు దాదాపు 120 మంది ఉన్నారు,వీరికి కూడా మొండి చేయి చూపడంతో గ్రామంలోని బిఆర్ఎస్, సిపిఎం, బిజెపీ నాయకులు ఈ జాబితా కాకుండా నూతనంగా అర్హులైన నిజమైన పేదలకు గుర్తించి నూతన జాబితాను తయారు చేయాలని వెంటనే పై అధికారులు స్పందించి నూతన జాబితాను తయారు చేయాలని కోరుతు న్నారు. మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దుంభాల మహేందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివా స్, బీజేపీ నాయకులు నూనె ఆంజనేయులు, బిఆర్ ఎస్ నాయ కులు మాతంగి రజనీకాంత్, తాళ్ల స్వామి, కొట్టే శ్రీనివాసరెడ్డి, కుమ్మరి శ్రావణ్, వంగమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# మీ రచనలు మా అందరికీ ఆదర్శం

- కొండల్ రావు సారంటే మా అందరికీ హడల్... • "రామాయణ కల్పవృక్షం - లోకానుశీలనం" సాహస విశ్లేషణ • ఎస్సారార్ కాలేజీ అంటే గుర్తొచ్చేది కొట్లాటలు...విజయాలే
- కాలేజీ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తా
- సమాజంలో విలువలు పడిపోతున్నయ్...
- మీ రచనలతో ప్రజలను మేల్కొల్పండి
- అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే • ఎస్సారార్ కళాశాలలో 3 పుస్తకాలను ఆవిష్కరించిన బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ రచయితలు డాక్టర్ వెలిచాల కొండల్ రావు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ రచనలు తమకు ఆదర్శమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి రచనలు తమకు పాఠాలే కాకుండా అప్పుడప్పుడు గుణపాఠాలు కూడా అవుతాయని వ్యాఖ్యానించారు. సమాజంలో నైతిక విలువలు, కుటుంబ బంధాలు పతనమవుతున్నాయని, రచయతలు, కవులు తమ రచనలతో మళ్లీ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే చెడును, అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ధర్మం అనేది ఆధారంగా రచనలు, కవిత్యాలు రాయాలని కోరారు. ఈరోజు ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు గారు రచించిన "రామాయణ కల్పవృక్షం %-% లోకానుశీలనం", డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి గారు రచించిన "డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం %-% వ్మాయ సేవ", ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ గారు "ఫ్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్" పేరిట రచించిన ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఎస్సారార్ కళాశాల అంటే నాకు గుర్తొచ్చేవి కొట్లాటలు...విజయ ధ్రువీకరణ పత్రాలే. ఈ కాలేజీలోనే నిరంతరం కొట్లాడుకునే వాళ్లం. అట్లాగే ఎస్సారార్ కళాశాల పరిధి కూడా నా కార్పొరేటర్ పరిధిలోనిదే. గెలిచిన ప్రతిసారి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందుకున్నది కూడా ఇక్కడే. కాబట్టి ఎస్సారార్ కళాశాల అభివృద్ధికి తప్పకుండా నావంతు కృషి చేస్తా.ముగ్గురు ఉద్దండులు (తోపులు) రచించిన పుస్తకాలను నాలాంటి సామాన్యుడి చేతుల మీదుగా ఆవిష్కరించడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నా. సామాన్యుడిని. రాజకీయ నాయకుడిని. మీ రాతలు, కవిత్వాలు సమాజానికి అద్దం పట్టేవే. మా అందరికీ పాఠాలే. కొన్నిసార్లు గుణపాఠాలుగా భావిస్తూ మా నడవడికను మార్చుకుంటాం. సమాజంలో జరిగే మంచి చెడులను ఎప్పటికప్పుడు మీ రచనలతో లేవనెత్తుతూ సమాజాన్ని అప్రమత్తం చేస్తారు. లోకం పోకడలపై మీరు సంధించే అక్షరాలు మాలాంటి వాళ్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలే. అందువల్లనే మేమంతా పండితుల మాటలను వింటూ ఉంటాం. వారిని అభినందించకుండా ఉండలేం. కార్పొరేటర్ గా ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్లి అనేకసార్లు కరపత్రాలు రాయించుకున్నా.డా" కలువకుంట రామకృష్ణ గారు కేవలం ఎస్.ఆర్.ఆర్.కాలేజీ ప్రిన్సిపాల్ గా మాత్రమే కాదు, గొప్ప పండితులు కూడా. శ్రీ కృష్ణ, యతీంద్ర రామానుజ జియ్యంగార్ల పుత్రుడు. వారి ఉన్నతికి వారసత్వ సంస్కారమే కారణమైందనుకుంటా. ఇంతటి మహా మహా పండితుల పుస్తకాలను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఈ సందర్భంగా ఇక్కడున్న మహానుభావులైన పండితులు, రచయితలను నేను కోరేదొక్కటే... సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్నయ్. కుటుంబ బంధాలు సన్నగిల్లుతున్నయ్. విదేశీ సంస్కృతి పేరుతో జాతీయ భావజాలంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోంది. కార్పొరేట్ శక్తులు విదేశీ మోజును, విదేశీ సంస్కృతిని మనమీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నయ్. ధర్మం ఆధారంగా రచనలు, కవితలు రాయాలని కోరుతున్నా. సొంత నిర్ణయాలను, అవాస్తవాలను సమాజంపై రుద్దే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. వాటిని ఖండించకపోతే కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.మన దేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని, ఘనమైన వైభవాన్ని నేటి యువతకు తెలియజేయండి. విదేశీ మోజులో పడి మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోతే జరిగే నష్టాన్ని అర్ధమయ్యేలా రచనలు చేయండి. కుటుంబ బంధాలను, నైతిక విలువలను పెంపొందించండి. ఇట్లాంటి పెద్దలు రచించే పుస్తకాలను చదవాలని కోరుతున్నా. ఇట్లాంటి పుస్తకాలను చదవకుండా టీవీలు, సీరియల్స్, ఇంటర్నెట్ కు పరిమితం కావడం సరికాదు.మీ రచనలు విదేశీ మోజుల పడే వారికి అంకుశం కావాలి. జాతీయ వాద భావజాలాన్ని పెంపొందించేందుకు, మన యువతను మేల్కొల్పే సూర్యకిరణాలు కావాలే. దేశాన్ని ప్రేమించే, దేశ గౌరవాన్ని కీర్తించేలా కవిత్వాలు, పుస్తకాలను నేటి తరానికి అందించాలే.అంతిమంగా మనసులను కలిపి ఉంచే కవిత్వం రావాలని కోరుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా.

# జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి
- చైర్ పర్సన్ సోదా అనిత - రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మ

**పరకాల, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మా అన్నారు. గురువారం గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా స్థానిక సిఎస్ఐ స్కూల్ ఆవరణలో 1,2,12,13, 14 వార్డులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ అనిత రామకృష్ణ, కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి అమలు కానున్న నాలుగు సంక్షేమ పథకాల్లో జాబితాలో పేరు లేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తి విధి విధానాలతో ప్రతి నిరుపేద అర్హత కలిగిన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, బండి రాణి - సదానందం, శనిగరం రజిని-నవీన్, మార్క ఉమాదేవి-రఘుపతి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఫాతిమా, రఘు, హర్షత్, శైలజ, రవి, జూనియర్ అసిస్టెంట్లు వెంకట్ రెడ్డి, మెప్మా ఏడిఎంసి సతీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వార్డ్ సభ్యులు, ఉద్యోగులు, మెప్మా సిబ్బంది, హెల్త్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్‌లను నియమించాలి



- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇంఛార్జి ఎలమకంటి నాగరాజు




**హైదరాబాద్, జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జి గా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలతోపాటు ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాల ంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షులు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్‌లు పాల్గొన్నారు.

## యాస్వాడా ఉపాధి హామీ మేటును తొలగించండి..

- ఎంపీడీవో శ్రీనివాస్‌కి గ్రామస్తులు వినతి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 23(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలం లోని యాస్వాడా గ్రామంలో ఉపాధి హామీ పథకంలో ఉపాధి ద్వారా పనిచేసిన కూ లీలు ఉపాధి కార్డు ద్వారా వ్యవసాయ కూలీలకు జీవన భృతి మంజూరులో రెగ్యులర్‌గా పనిచేసిన వారిలో కొంతమంది పేర్లు మార్చి ఉపాధి కూలీలు పనిచేయకుండా వారికి జాబ్ కార్డు లో ఉన్న వారి పేర్లు జాబితా లో వచ్చిందని ఆ గ్రామంలో ఉపాధి హామీ మేటు సరిగా పనిచేయడం లేదని జాబితా



సరిగా లేదని మే టును తొలగించాలని గురువారం గన్నేరువరం ఎంపీడీవో శ్రీని వాస్‌కి వినతి పత్రం ఇచ్చినట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో మామిడిపెల్లి లక్ష్మణ్, వి.సతీష్, బాలయ్య, అంజయ్య, అనిల్, చిగురు సంజువ్, చిగురు హరిక్,ఎం. అంజయ్య,జి.నర్సయ్య ఉన్నారు.